www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 16, ఆగస్టు 2025
పేజీలు: 04



# పాలకుర్తి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 15:

**పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా** ఉండాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ఆకాంక్షించా రు. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పవిత్ర వ్రతంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్వినిరెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్‌రెడ్డి సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. అలంకరించిన మంగల వేదికపై, పువ్వులు, దీపాలతో శోభాయమానమైన వరలక్ష్మీ అమ్మవారి విగ్రహం ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మహిళలు చీరలు, శోభాయమానమైన ఆభరణాలు ధరించి, ఉత్సాహంగా వ్రతంలో పాల్గొన్నారు. పూజారి మంత్రోచ్చారణ మధ్య కుంకుమార్చనలు, పసుపు, అక్షతలతో అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వరలక్ష్మీ వ్రతం కుటుంబ సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం చేసే పవిత్ర ఆచారమని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృ ద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మిగతా 2లో..







## తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- వనపర్తి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలకు మెమొంటోలు అందజేత



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే** ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, మిగతా 2లో..

## 'పాలకుర్తి'ని అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2లో..





## ప్రభుత్వ బడుల బాగుకు నడుం బిగించాలి

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)–ఆగస్టు 15:

ప్రభుత్వ బడుల బాగుకు అందరూ నడుం బిగించాలని యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బత్తుల యాకయ్య యాదవ్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు బత్తుల యాకయ్య ప్రోత్సాహకంగా రూ.5 వేలు, రూ.2500 లు ప్రకటించారు. గ్రామానికి చెందిన భూపతి వెంకటేష్ కుమార్తె అనితకు పదో తరగతి పరీక్షల్లో 517 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, వనమాల శ్రీను కుమార్తె సింధు కు 416 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా వారిరువురికి ప్రోత్సాకాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శుక్రవారం హెచ్ఎం పోగు శ్రీను బాబుతో కలిసి యాకయ్య విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభలో ఎవరికి తీసి పోరని, వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన ఎందరో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారిని గుర్తు చేశారు. విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించేందుకు నిర్ణయించి నాలుగేళ్లుగా ఏటా అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు దాతలు ముందుకు రావాలన్నారు. కన్నతల్లి లాంటి ఊరును, జ్ఞానం నేర్పిన ప్రభుత్వ బడిని మరవవద్దని కోరారు. ఉపాధ్యాయులు జెవి రామ్, కె.అనంత్ రెడ్డి, కె.వసుంధర్ ఎస్. జ్యోతి, కె.గీత, ఎస్ డి రూక్ ముద్దిన్, ఎం. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

మన సాంప్రదాయాల పరిరక్షణతో పాటు, సమాజంలోని స్త్రీల శక్తి, ఐక్యత ప్రతిబింబించే వ్రతం ఇది. అందరూ శాంతి, సౌభాగ్యాలతో జీవించాలనే ఆకాంక్షతో పూజలు చేసాను" అని పేర్కొన్నారు. వ్రతం అనంతరం మహిళలకు తాంబూలాలు, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ మహిళ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సమరయోధుల వల్లే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)–ఆగస్టు 15:

సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తున్నాయని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతి కంటం నరసింహ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసింహ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# 'పాలకుర్తి'ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)–ఆగస్టు 15:

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్వినిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత అని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# తెలంగాణను 3ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్‌లు కిమ్యా నాయక్, యాదయ్యలతో కలిసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాలపై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఆ తర్వాత స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను తిలకించారు. ప్రభుత్వ విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, ఫోకస్ న్యూస్)–ఆగస్టు 15: పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నాడు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతరాజు ఆధ్వర్యంలో శ్రీ ఆద్య హాస్పిటల్ బృందం పరావేక్షణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రారంభించారు. ఈహాసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసంహానిర్వహించేఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చేనేత సహకార సంఘం శ్రీఆద్య హాస్పిటల్ డాక్టర్ గారి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో 200 మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోహాబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. చింత సాయినాథ్. మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, చీల మల్లన్న, పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్లు విద్య సాగర్రెడ్డి, ఇంద్రమోహన్ గౌడ్ ఆకుల శివకుమార్, మోబిన్, చేనేత సహకార సంఘం పెద్దలుహాపద్మ శాలి సంఘం పెద్దలు అంబటి విష్ణునాథం, మేకల జనార్ధన్, కోట రవీందర్, సిల్వర్ వెంకటేశం, పట్టణ పద్మశాలి శ్రీ ఆదిత్య డాక్టర్లు వైద్య బృందం పాల్గొన్నారు.



## రెపరెపలాడిన జాతీయ జెండా

- ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- పురవీధుల వెంట స్వాతంత్ర యోధులను నడుచుకుంటూ భారీ ర్యాలీలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)–ఆగస్టు 15:

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛందంగా జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. జాతీయ గీతాలపన పాడుతూ మువ్వన్నెల జెండా ఎగరవేయడం జరిగింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ స్కూల్లో, స్వచ్ఛందంగా ఫోటోగ్రాఫర్లు, యూనియన్ నాయకులు జెండాను ఎగరవేశారు. ముందుగా గ్రామ గ్రామాన జాతీయగీతం పాడుకుంటూ స్వాతంత్ర సమయోజన స్మరిస్తూ ర్యాలీలో విద్యార్థులు పాల్గొన్నారు. కొన్నిచోట్ల తెలుగు తల్లి వేషధారణ వేస్తూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అచ్చంపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా ఫోటో స్టూడియో గ్రాఫర్ యూనియన్ సమక్షంలో మువ్వన్నెల జెండా ఎగరవేశారు. జెండా ఎగురవేసిన అనంతరం విద్యార్థులకు పలుచోట్ల పెన్నులు, పుస్తకాలు, నోట్ బుక్స్, బహుమతుల తోపాటు స్వీట్లు, చాక్లెట్లు విద్యార్థులకు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఇక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు తీసుకున్నారు.



# రెడ్డికుంట తండాలో ఉత్సాహంగా తీజ్ పండుగ





**ఏడవ రోజు ధమోలీ, ఎనిమిదవ రోజు గణగోర్, తొమ్మిదవ రోజు పండుగ ముగింపు**

**మా పూర్వీకుల నుండి వస్తున్న ఆనవాయితీ మాకు ఎంతో ఆదర్శనీయమైన సంస్కృతి.**

**తండా యువకుడు జైపాల్**

నేటి ఫోకస్ న్యూస్ ఆగస్టు15 పెద్దవంగర :

బంజారా సమాజానికి ప్రతీకగా నిలిచిన తీజ్ పండుగ రెద్దుకుంట తండా గ్రామపంచాయతీలో వైభవంగా ముగిసింది. తొమ్మిది రోజుల పాటు సాంప్రదాయ నృత్యాలు,బంజార పాటలతో సాంప్రదాయ పద్ధతిలో సాగిన పండుగలో, ఏడవ రోజు ధమోలీ, ఎనిమిదవ రోజు గణగోర్, తొమ్మిదవ రోజు పండుగ ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు సంప్రదాయం ప్రకారం తీజ్ మొలకలను చెరువులో కలిపివేశారు. ఈ సందర్భంగా తండా యువ నాయకుడు జైపాల్ మాట్లాడుతూ, "మా జాతి ప్రతీక అయిన ఈ పండుగను ప్రస్తుత తరం తెలుసుకునేలా ప్రతి సంవత్సరం జరుపుతూనే ఉంటాము" అని పేర్కొన్నారు. తీజ్ ఉత్సవాలు మేమంతా కలిసి అంగరంగ వైభవంగా జరుపుకున్నాము.మాకు ఎంతో ప్రాముఖ్యతమైన పండుగలలో తీజ్ పండగ ఒకటి అని కొనియాడారు. ప్రతి సంవత్సరం గిరిజనులంతా కలిసి చిన్న, పెద్ద, ఆడ, మగ అని తేడా లేకుండా అందరూ కలిసి ఒకేదగ్గరకు చేరి ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాము అని చెప్పాడు. ఈ ఉత్సవాలు శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు జరుపుకుంటామని తీజ్ పండుగ మా గిరిజనులకు ఎంతో ప్రాముఖ్యమైనది ఇష్టమైన పండుగలలో ఇది ఒకటనీ ఆయన మాట్లాడాడు. శ్రావణమాసంలో జరుపుకుంటున్న ఈ తీజ్ పండుగ ఉత్సవాలు మా తండాలో ఎంతో ఘనంగా జరుగుతాయని, శ్రావణమాసంలో కురిసే వానలకు తీజ్ పండగకు సంబంధం ఉంటదని, మా తండాలో గిరిజన పూర్వికుల నుండి ఈ ఆనవాయితీ గా వస్తుందని జైపాల్ తెలియజేశాడు. "మా తండా సస్యశ్యామలంగా ఉండాలని, మా ఆరాధ్య దేవుడైన శ్రీసేవలాల్ మహారాజ్‌ను వేడుకుంటాము" అని,పండుగ ఉత్సాహభరిత వాతావరణంలో, సంప్రదాయ ఘనతతో ముగిసిందనీ ఆనందం వ్యక్తం చేశాడు.అనంతరం పూజారి శిరీష మాట్లాడుతూ "మా తండాలో గిరిజన వాసులు అందరూ బాగుండాలని తొమ్మిది రోజుల పాటు నిష్టగా పూజలు చేశాము. ఈ పండుగ అయిపోవడంతో ఏదో పోగొట్టుకున్నట్లుగా అనిపిస్తోంది. మళ్లీ వచ్చే సంవత్సరం ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తుంటాము" అని మాట్లాడుతూ తన భావోద్వేగంగా తెలిపింది. ఈ కార్యక్రమంలో తండ వాసులు చిన్నపెద్దా,మహిళలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.



# మహనీయుల త్యాగాలు మరువలేనివి

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

**-జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరవలేనివని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై సాయిధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి ఇబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి భారతదేశానికి స్వాతంత్రం లభించి నేటికీ 78 ఏళ్ళు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. శాంతి భద్రతల ప్రాముఖ్యతను పోలీసు అధికారులు సిబ్బంది నిబద్ధతతో గుర్తించి పని చేయాలని కోరారు. అనంతరం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చదరంగం క్యారమ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు, ఏవో సునందన, సీఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, సీసీఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస కుమార్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యాపర్లలో మేఘన్న అభయ హస్తం

**-బాధిత కుటుంబానికి ఐదువేల ఆర్థిక సాయం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన ఎం. ఈశ్వర్ అనే వ్యక్తి శుక్రవారం అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ రామ్ రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే ఎమ్మెల్యే మేఘారెడ్డికి సమాచారం ఇచ్చి మేఘన్న అభయహస్తం కింద 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబీకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్ల భీముడు, ఉపాధ్యక్షులు గువ్వల శ్యామ్, స్వరాజ్యం బాబు, సంతోష్ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 15



ఓ విద్యార్థి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన గద్దల బన్నీ (17) చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి, అమ్మమ్మ ఊరైన ఉప్పరగూడెంలో తాత కొమురయ్య సంరక్షణలో పెరిగాడు. పదో తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వరుస సెలవులు రావడంతో అమ్మమ్మ ఇంటికి వచ్చిన బన్నీ, శుక్రవారం ఉదయం తాత పొలం పనులకు వెళ్లిన సమయంలో, ఇంట్లో ఎవరూ లేని పరిస్థితిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని వర్ధన్నపేట మార్చురీకి తరలించారు. "ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టుతామని అని ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 15:



మండల కేంద్రంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో, తాసిల్దార్, మండల వనరుల కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా సమాఖ్య భవనం, ఎస్బిఐ బ్యాంక్ ల వద్ద ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై రంజిత్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ అమరేశ్వర్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

ఎరువుల షాపులో జెండా ఆవిష్కరణ:

మండల కేంద్రమైన కౌడిపల్లి లోని డీసీఎంఎస్ (మహదేవ్ ట్రేడర్స్) ఎరువుల షాపు యజమాని జై గౌడ్ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. జై గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధితోపాటు యువత ముందుండి దేశం కోసం పనిచేస్తుందని అన్నారు. భారత పౌరునిగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండా ఎగరవేయాలని అప్పుడే గౌరవం దక్కుతుందన్నారు.

# జాతీయ జెండా రూపంలో నల్ల పోచమ్మ

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 15:



కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ జాతీయ జెండా రూపంలో దర్శనమిచ్చింది. శుక్రవారం తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని ఆలయ పూజారి జాతీయ జెండా రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. కాగా పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇతర గ్రామాల నుంచి జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





నేటి ఫోకస్ న్యూస్(దాట్ల,మహబూబాబాద్) ఆగస్ట్ 15:

దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామంలో ప్రభాతభేరి, ర్యాలీ నిర్వహించడం, గ్రామంలోని పలు కూడలిల వద్ద దేశభక్తి గీతాలకు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థుల నూతన ప్రదర్శనను తిలకించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినంది అభినందించడం జరిగింది. అటు తర్వాత పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, విద్యార్థులకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఈరోజు మనం 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి యొక్క కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు జాతీయ నాయకులు కృషిని కీర్తిస్తూ , వారిని స్ఫూర్తిగా తీసుకొని సద్గుణలతో జీవితంలో తమ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రామిక పాఠశాలకు సిజెంట స్వచ్ఛంద సంస్థ వారు టీవీ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా గారు మాట్లాడుతూ విద్యార్థులతో ఈరోజు స్వాతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటున్నామని, జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. అటు తర్వాత విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చక్కగా భరతమాత వేషధారణ, మరియు ఇతర జాతీయ నాయకుల వేషధారణ తో పాఠశాలకు వచ్చి చక్కని నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చింతల సురేష్, కే రవీందర్, గ్రామ ప్రముఖులు జహంగీర్, బోలెషా, కృష్ణమరాజు, గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, తల్లిదండ్రులు ఉమా , అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## అమరచింత ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం. స్వాతి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా అమరచింత ఎస్సైగా ఎం. స్వాతి పదవి బాధ్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వహించే స్వాతి సాధారణ బదిలీపై అమరచింతకు వచ్చినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకొని ఎస్పి రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల పక్షాన మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం మన్యం యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన సహచర కాంగ్రెస్ నాయకులు కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిట్యాల చేయూత అనాధాశ్రమంలో అన్నదానం చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సహదేవ్ యాదవ్, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్ధన్ సాగర్, న్యాయవాది బాబా, వెంకటేశ్వర రెడ్డి, అబ్దుల్లా, విట్టా శ్రీనివాసరెడ్డి, మణిగిల్ల బాలరాజు, జానంపేట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 15

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు మాట్లాడుతూ .. భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా, తెలంగాణ ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం 2023 డిసెంబర్‌లోనే వచ్చింది. ఆ సంవత్సరం ప్రజాస్వామ్య విలువలు పునరుద్ధరించబడి, అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేయబడ్డాయి. ప్రజల ఆత్మగౌరవం కాపాడబడింది, అని పేర్కొన్నారు. జాతీయ పతకవిష్కరణ అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, హాజరైన జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయపతాకాన్ని ఎగురవేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ఆగస్ట్. 15

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డునందు ఉషాకిరణ్ యూత్ వారు ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం వలనే మనకు స్వాతంత్రం సిద్ధించ్చిందని, మన దేశ సైనుకుల వల్లనే మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. మన దేశాన్ని కాపాడుతున్నటువంటి సైనికులందరికి, మరియు ఆపరేషన్ సిందూర్లో తమ ప్రాణాలను కోల్పోయిన సైనికులందరికి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ సభ్యులు నీలి శ్రీనివాస్, బామిని రవి కుమార్, వెంకటేశం, సతీష్, అనిల్, వినయ్, ఫయాజ్, రాగం %ఆ%వేణు,
మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, ఆనంద్, జిజ్జు, అఖిల్, మనోజ్, మాణిక్యం, పరామదాసు, నరేష్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 15

తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు డివిజన్ కేంద్రంలోని పలు పార్టీ కార్యాలయం,ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలయం, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ ఆఫీసులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,వ్యవసాయ మార్కెట్ లో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆర్డీవో ఆఫీసులో గణేష్, డీఎస్పీ ఆఫీస్ లో డిఎస్పి కృష్ణ కిషోర్, జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ధీరజ్ కుమార్, తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ మున్సిపాలిటీలో కమిషనర్ శ్యాంసుందర్, పోలీస్ స్టేషన్ లో సీఐ గణేష్, పాల కేంద్రంలో చైర్మన్ రాసాల సమ్మయ్య, ఆర్టీసీ డిపోలో డిఎం పద్మావతి,కార్మిక శాఖ ఆఫీసులో ఆ శాఖ డివిజన్ అధికారి రవి, సగర తాపీ మేస్త్రి కార్మిక యూనియన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్, వివిధ పార్టీల బాధ్యులు, కార్మిక సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయ సంఘాలు, మెకానిక్ యూనియన్, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ఆగస్ట్. 15



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.